విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 2 జనవరి 2025 పేజీలు : 4 వెల : 2.00

## ఇంటర్ విద్యార్థులకు శుభవార్త

# బోర్డు కీలక నిర్ణయం



**మన వార్త** తెలంగాణ ఇంటర్ బోర్డ్ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు సమావేశం నిర్వహించి బోర్డు అధికారులు..ఈ మేరకు సిలబస్ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. సిలబస్ ను దృష్టిలో పెట్టుకొని.. సైన్స్ సహా.. అన్ని సబ్జెక్టుల్లో సిలబస్‌ను తగ్గించనుంది.కాగా ఈ సిలబస్ కుదింపు నిర్ణయం.. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌లో అమలు చేయనున్నారు. తాజా నిర్ణయంతో.. కెమిస్ట్రీలో 30 శాతం, ఫిజిక్స్ లో 15 శాతం, జువాలజీలో 5-10 శాతం వరకు సిలబస్ తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం అందుతుంది. సిలబస్ కుదింపు నిర్ణయం అమల్లోకి వస్తే.. సైన్స్ విద్యార్థులలో ఒత్తిడి తీవ్రత తగ్గడంతో పాటుగా.. పాస్ పర్సంటేజ్ కూడా భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## సిరిసిల్ల జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ల దందా గుట్టురట్టు

# కీలక సూత్రదారి రిటైర్డ్ టీచర్



**మన వార్త** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టురట్టయింది. ఆరుగురు సభ్యులు గల ముఠాలో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.వారి నుంచి భారీ మొత్తంలో నకిలీ స్టాంపులు, సర్టిఫికెట్లు, సర్టిఫికెట్ల తయారీకి ఉపయోగించే సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. నకిలీ సర్టిఫికెట్ల తయారి సూత్రధారి రిటైర్డ్ టీచర్ కావడం విశేషం.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల ఫేక్ సర్టిఫికెట్స్ కలకలం సృష్టించాయి. టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టగా ఆరుగురు సభ్యులు గల ముఠా పట్టుబడిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల గాంధీనగర్ కు చెందిన రిటైర్డ్ టీచర్ సిరిపురం చంద్రమౌళి, ప్రింటింగ్ వర్కర్ పోలు ప్రకాష్, డాక్యుమెంట్ రైటర్ బొడ్డు శివాజీ, అనంతపల్లికి చెందిన రైతు లక్ష్మీనారాయణ, అడ్వకేట్ బిట్ల విష్ణు, శిలం రాజేష్ కలిసి గత కొంత కాలంగా నకిలీ సర్టిఫికెట్ల దందా నడుపుతున్నారు.నకిలీ స్టాంపులతో ఫేక్ సర్టిఫికెట్స్ .రిటైర్డ్ టీచర్ చంద్రమౌళి ఎమ్మార్వో, గ్రామ కార్యదర్శి అసిస్టెంట్ సివిల్ సర్జన్ పేరుతో నకిలీ స్టాంపులు తయారు చేసి ఫోర్జరీ సంతకాలతో సర్టిఫికెట్లు రూపొందించి అక్రమంగా విక్రయించారు. కోర్టులో బెయిల్ కోసం, ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం, స్కూల్ లో ఇచ్చే డే టాప్ బర్త్ సర్టిఫికేట్లను వినియోగించిన ఫేక్ సర్టిఫికేట్స్ తయారు చేశారు. వాటిని ఉపయోగించి బెయిల్ కోసం ఫేక్ సర్టిఫికెట్స్ వినియోగించారని ఎస్పీ తెలిపారు. ఇటీవల నకిలీ సూరిటీ సర్టిఫికెట్ పెట్టుకొని రిమాండ్ అయిన కేసులో బెయిల్ వచ్చేలా చేయగా దానిపై విచారణ చేయగా ఫేక్ సర్టిఫికెట్ ముఠా గుట్టు రట్టయిందన్నారు. పట్టుబడ్డ వారి నుంచి రకాల నకిలీ డాక్యుమెంట్లు, ఆరు స్టాంప్ లు, సెల్ ఫోన్లు, డాక్యుమెంట్లు తయారీ చేసే సామాగ్రి స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ చెప్పారు.కస్టడీకి తీసుకుని ఎన్ని విక్రయించారో తేలుస్తాం.ప్రస్తుతం ఐదుగురు అరెస్టు కాగ ఒక్కరు రాజేష్ పరారీలో ఉన్నాడని ఎస్పీ తెలిపారు అతన్ని త్వరలోనే పట్టుకొని ఆరుగురుని కోర్టు అనుమతితో కస్టడిలోకి తీసుకొని నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి ఎంతమందికి విక్రయించారో తెలుస్తామని ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. ప్రస్తుతం కోర్టు బెయిల్ పిటీషన్ కోసం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఫేక్ సర్టిఫికెట్స్ వినియోగించినట్లు తేలిందని సర్టిఫికెట్లు పొందిన వారిపై సైతం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఫేక్ సర్టిఫికెట్ల ముఠాను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సి.ఐ సదన్ కుమార్,టాస్కోర్స్ సిబ్బంది ఎస్పీ అభినందించారు.

## హైదరాబాద్ వాసులకు శుభవార్త

# ఇక అక్కడివరకు మెట్రో!



**మన వార్త** హైదరాబాద్ వాసులకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని మెట్రో రైలును మార్గాన్ని మరింత పొడిగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ మేరకు జేబీఎస్ నుంచి శామీర్పేట్, ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు రెండు కారిడార్లను పొడగించేందుకు సీఎం రేవంత్ అంగీకారం తెలిపారు. ప్యారడైజ్ నుంచి తాడ్బన్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ వరకు 23 కి.మీ పొడగించనున్నారు. మరో లైన్ జేబీఎస్ నుంచి కారా?నా, తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్ పేట్ 22 కి.మీ రైలు మార్గాన్ని నిర్మించనున్నారు. దీనిపై బుధవారం అధికారులతో చర్చించిన సీఎం రేవంత్ %ణూ=%లు సిద్ధం చేసి, కేంద్రానికి పంపాలని ఆదేశించారు.మా ప్రజల కష్టాలు తీరుతాయి.. పొన్నం..ఇక సీఎం రేవంత్ తీసుకున్న నిర్ణయంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. గతంలో తాను శామీర్ పేట వరకు మెట్రో పొడిగించాలని విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ వెళ్లే వాహనాలు రద్దీ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడు జేబిఎస్ నుంచి శామీర్ పెట్.. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు మెట్రో ఫేజ్ -2 'బి'కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తమ ప్రాంత ప్రయాణికులు కష్టాలు తొలగనున్నాయన్నారు. ఈ మెట్రో లైన్ ద్వారా హైదరాబాద్ నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు వెళ్లే ప్రయాణికుల సమయం ఆదా అవుతుందన్నారు.

## యాసంగికి శ్రీరాంసాగర్ నీటి విడుదల




**మన వార్త** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన వరద కాల్వ హెడ్ రెగ్యులేటర్ ద్వారా మిడ్ మానేరు కు మంగళవారం నీటి విడుదల చేసినట్టు ఇరిగేషన్ డీఈ గణేశ్ తెలిపారు.యాసంగికి సాగు నీరందించేందుకు ఇరిగేషన్ ఆఫీసర్లు కాల్వ ద్వారా 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు(80.50టీఎంసీలు). కాగా.. మంగళవారం సాయంత్రానికి 1089.80 అడుగులు (76.10టీఎంసీల)నీరు ఉంది. ప్రాజెక్టు నుంచి వివిధ కాల్వలకు యాసంగి నీటి విడుదల చేస్తుండగా.. ఇందులో కాకతీయ కెనాల్ కు 5,500, లక్ష్మీ కెనాల్ కు 200,అలీసాగర్ ద్వారా 463 , గుత్ప లిఫ్టుఇరిగేషన్ కు 270 , సరస్వతీ కెనాల్ కు 700 , మిషన్ భగీరథ కు 231 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల జరుగుతుంది. గతేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 1086.60 అగుడులు,(65.13టీఎంసీల)నీరు నిల్వ ఉందని ఇరిగేషన్ ఆఫీసర్లు తెలిపారు.

## స్వచ్ఛందంగా భైంసా బంద్..

**మన వార్త** ముధోల్ తాలూకా వ్యాప్తంగా పలు ఆలయాల్లో వరుస చోరీ ఘటనలను నిరసిస్తూ బుధవారం హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంద్ కి పిలుపు నివ్వగా స్వచ్ఛందంగా దుకాణ సముదాయాలు బంద్ ని పాటిస్తున్నాయి.మంగళవారం నాగదేవత ఆలయంతో పాటు ఇటీవల భైంసా పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, నరసింహ స్వామి ఆలయం, పంచముఖి హనుమాన్ ఆలయంతో పాటు డివిజన్ పరిధిలోని వానల్పాడ్, పార్డీ (బి) గ్రామాల్లో పలు ఆలయాల్లో చోటుచేసుకున్న ఘటనలు తెలిసిందే. దేవాలయాల్లో వరుస చోరీ ఘటనలు చోటు చేసుకుంటున్న తరుణంలో అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలని సమితి సభ్యులు కోరారు. సంబంధిత ఘటనలను నిరసిస్తూ, చోరీలకు పాల్పడుతున్న దొంగలను వెంటనే పట్టుకోవాలనే డిమాండ్ తో బుధవారం బంద్ కు పిలుపునిచ్చినట్లుగా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి వెల్లడించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## 10 రోజుల తర్వాత బోరుబావి నుంచి

# చిన్నారి వెలికితీత



రాజస్థాన్‌లోని కోర్‌పుత్లీ జిల్లాలో మూడేళ్ల బాలిక ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిన విషయం తెలిసిందే. బాలికను కాపాడేందుకు సుదీర్ఘ ఆపరేషన్ చేపట్టిన అధికారులు..10రోజుల తర్వాత ఎట్టకేలకు చిన్నారిని వెలికితీశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారి ప్రస్తుత పరిస్థితిపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కోర్‌పుత్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు.తొలుత హుకప్‌టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. సఫలం కాకపోవడంతో బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్‌హెూల్ మైనర్స్‌ను రంగంలో దించారు. పాలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. ఆమెను చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటంతో ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడింది. ఇదే సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడంతోపాటు.. కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. చివరకు 10రోజుల తర్వాత చిన్నారని బయటకు తీసుకువచ్చారు.

# భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1( మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితలకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు




**గజ్వేల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం, ఎడ్యుకేషన్ హబ్ బాలుల బీసీ హాస్టల్లో విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి, ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమి రెడ్డి,గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ సురేష్ ,కన్నా యాదవ్, నాగరాజు శ్రీనివాస్ రెడ్డి సుభాష్ చంద్రబోస్, గాడిపల్లి శ్రీనివాస్, అజార్, జంగం రమేష్, దయ్యాల యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చర్చిలో నూతన సంవత్సర వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1 (మనవార్తాప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రాఘవపురం రోడ్డు మార్గంలోని కల్వరి సీయోను ప్రార్థన మందిరములో నూతన సంవత్సర వేడుకలను చర్చి పాస్టర్ పౌల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సుజాతనగర్ మండల సిపిఐ నాయకులు చర్చి పాస్టర్ పౌల్ కు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని 2025 సంవత్సరంలో మండల ప్రజలకు యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జక్కులు రాములు సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కోమారి హనుమంతరావు మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు కోమరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# భక్త జనసంద్రంగా వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం



**-వేలాదిగా తరలివచ్చిన భక్తజనం...**
**-క్రిక్కిరిసి పోయిన...**
**-ఆలయాల సముదాయం...**
**సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో భక్తులకు మహా ప్రసాదం అందజేత**

**గజ్వేల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం ఆంగ్ల నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భక్తులతో క్రిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీ విద్యాదరి క్షేత్రంతో పాటు శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ శనీశ్వర క్షేత్రం, శ్రీ చంద్రమౌళీశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. కాగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయగా, క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో భక్తులకు మహా ప్రసాదం అందజేశారు. అలాగే భక్తులు తమ చిన్నారులకు అక్షర స్వీకార చేయించుకోవడం పాటు శని క్షేత్రంలో స్వామివారికి తిల తైలాభిషేకం చేశారు. తెల్లవారుజామున ప్రారంభమైన భక్తుల రద్దీ రాత్రి వరకు కొనసాగింది.

# పరకాల పట్టణంలో మండుచున్న అగ్ని కృపవరం



**-మినిస్ట్రీ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు..**

**జనవరి 01బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలంబీ (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** ఈరోజు మండుచున్న అగ్ని కృపావరం మినిస్ట్రీలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాస్టర్ మంద ఏలియా లూదియాగారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్క కుటుంబం ప్రేమానురాగాలతో కలిసిమెలిసి అందరూ ఒకరికి ఒకరు సహాయం చేసుకునే విధంగా ఉండాలన్నారు.అనంతరం చర్చిలో 40 మందికి వితంతువులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ బొచ్చు నరేందర్, అధ్యక్షుడు బొచ్చు సంపత్, ఉపాధ్యక్షుడు జెమిని, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

# పాల్వంచ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మాజీ మంత్రి వనమాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి ఈరోజు నూతన సంవత్సరసందర్భాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావుని తననివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి గారు .ధర్మసోత్ రమేష్ .పినతల ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## సిపిఎం సానుభూతి పరురాలు సుజాతకి జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1 (మన వార్త ప్రతినిధి )** సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామం సిపిఎం శాఖ సభ్యులు కొండ్రు లక్ష్మణ్ సతీమణి కొండ్రు సుజాత గుండె పోటుతో మరణించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సుజాత భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుజాత పార్టీ పోరాటాల్లో చాలా చురుకుగా పాల్గొనే వారని,మహిళా ఉద్యమంలో కూడా పని చేశారని అన్నారు.ఆమె మరణం సింగభూపాలెంలో పార్టీకి తీరని లోటని అన్నారు.వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ కాలనీ హరికృష్ణ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు ఉగ్గం కోటేశ్వరరావు నాగరాజు రామకృష్ణ సీతారాములు తదితరులు పాల్గొన్నారు

### జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి వసంత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**యువ న్యాయవాదులు వృత్త నైపుణ్యాన్ని పెంపొందించుకుని, సమాజానికి ఆదర్శప్రాయంగా మంచి న్యాయసేవలు అందించాలి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ అన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి, పోలీసు అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని మాట్లాడుతూ, బార్ అసోసియేషన్ అభివృద్ధి దిశగా కృషి చేస్తామని, ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలు భర్తీ చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీమతి జి. భానుమతి, బి. రామారావు, శ్రీమతి ఏ. చిచరిత, శ్రీమతి కే. సాయి శ్రీ, టి. శివ నాయక్, శ్రీమతి చంద్రికా రెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు పివిడి లక్ష్మి, విశ్వశాంతి, లావణ్య పాల్గొన్నారు. అలాగే, బార్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం న్యాయవాద వృత్తి పురోగతికి, సమాజానికి న్యాయసేవల వృద్ధికి ప్రేరణగా నిలిచిందని వక్తలు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా,జనవరి01(మనవార్త ప్రతినిధి)** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలోనీ దాశరథి సెంటర్ లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి ఎస్. రాంసింగ్ నాయక్,మరిపెడ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అయుబ్ పాషా ఆధ్వర్యంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ భారాస జిల్లాఅధ్యక్షురాలు కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేశారు,ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగపతి రావు చిన్నగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. కరే ధారాసింగ్ గ్రామ శాఖ అధ్యక్షులు గండి ఉప్పలయ్య మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య కేసముద్రం మాజీ డైరెక్టర్ శ్రీరాములు మండల సోషల్ మీడియా అధ్యక్షులు బాదావత్ సురేష్.బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, చెక్కల శ్రీను యాదగిరి జక్కుల వెంకన్న స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందజేసిన డోకురి ప్రభాకర్ రెడ్డి



**జనవరి ఒకటి మన వార్త ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మధయపల్లి గ్రామానికి చెందిన కడ్తల ముత్యాలు వృద్ధాప్యంతో ఈరోజు ఉదయం మరణించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డివారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ లి3,000(మూడువేల రూపాయలు)లిఆర్థిక సహాయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు.మరియు శతాబ్ది టౌన్షిఫ్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు భాస్కర్. పెంటయ్య, శేఖర్,ఎల్లయ్య, గోవర్ధన్,సుల్తాన్,శ్రీరాములు,ప్రవీణ్ గౌడ్,శ్రీశైలం,జంగయ్య,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వెంకట్రావుపేటలో కబడ్డీ టోర్నమెంట్



**లక్షెట్టిపేట, జనవరి 01,(మన వార్త రిపోర్టర్ మధు చారి)** లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా ఈ సంవత్సరం జనవరిలో క్రీ.శే.బోడకుంటి.మహేష్ స్మారకార్థం 13 మరియు 14 తేదీలలో టోర్నమెంట్ నిర్వహించబడునని నిర్వాహకులు తెలపడం జరిగింది. విజేతలుగా నిలిచిన జట్లకు ప్రథమ బహుమతి 20000/-, ద్వితీయ బహుమతి 10000/-, తృతీయ బహుమతి 5000/- రూపాయలు ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది. ఎంట్రీ ఫీ 500/-, పూర్తి వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 9550059924,63006 46894.

# గంగారం గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**-కాంగ్రెస్ నాయకుడు అశోక్..**

**మంచిర్యాల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి ఎల్. మహేష్ )**: 2025 ప్రజలందరికీసుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యంతో సంవత్సరంగా గంగారం గ్రామ ప్రజలు ఉండాలని కాంగ్రెస్ నాయకుడు అశోక్ తెలిపారు.ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతొషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అశోక్ పేర్కొన్నారు.ప్రతి ఒక్క కుటుంబాలో ప్రతి ఒక్కరికి 2025 లో దైవానుగ్రహం, సంపూర్ణంగా లభించాలని అభిలాషించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని,ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి,శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని అశోక్ పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని అశోక్ తెలిపారు.

## కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1( మన వార్తా ప్రతినిధి జక్కుల సంవత్ కుమార్ )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం పరిధిలోని బూరుగూడెం గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి 2700నగదు ఒక బైకు రెండు కత్తులు నాలుగు పుంజులు స్వాధీనం చేసుకున్నారు.

## సిఎం కప్ క్రీడాకారులకు అభినందన




**ములుగు జనవరి 01 మనవార్త** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ 2024 -2025 తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు క్రీడాకారులను అభినందించిన జిల్లా క్రీడల అధికారి తులా రవి.హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ములుగు జిల్లా క్రీడాకారులు రెండు బ్రాంచ్ మెడల్స్ గెలుపొందారు.అండర్ 20 విభాగంలో జావెలిన్ త్రో లో పి.నిహారిక షాట్ పుట్,జి వరుణ్ బ్రాంచ్ మేడం గెలుపొందడం జరిగినది.ఈ క్రీడాకారులను ములుగు జిల్లా క్రీడల అధికారి తుల రవి , జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోచ్ లు,మేనేజర్స్ ఆదినారాయణ, రాజు, కుమారస్వామి, దేవేందర ,లావణ్య కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, అధికారులు తదితరులు అభినందించడం జరిగినది.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం పరిధిలోని కట్టుగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి 1500 నగదు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

## ఆహా గోలీసోడా ప్యాకెట్ పెట్ బాటల్స్ ప్రారంభం



**-యువత వ్యాపారంలో రాణించాలి కిషోర్ పసునూరి...**

**గజ్వేల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** యువత వ్యాపారంలో రాణించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కిషోర్ పసునూరి అన్నారు బుధవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని ఆహా గోలి సోడా వారు నూతనంగా తయారు చేస్తున్న గోలి సోడా ప్యాకెట్ ఫ్రెండ్లీ బాటిల్స్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు మేనేజర్ కిషోర్ పసునూరి మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించాలని ఆహా గోలి సోడా వినియోగదారుల మన్నన పొందుతూ గత సంవత్సర కాలంగా గోలి సోడా వినియోగదారుల మన్నన పొందుతుందని ఆహా గోలి సోడా యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో సాయికుమార్, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన జుబేర్ పాషా



**గజ్వేల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** నూతన సంవత్సరం పురస్కరించుకొని మాజీ మంత్రి హరీష్ రావును బుధవారం హైదారాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ యువ నాయకుడు జుబేర్ భాష ఈ సందర్భంగా జుబెర్ పాషా మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరం పురస్కరించుకొని మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఈ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని అందరూ కోరుకున్నది నెరవేరాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

## స్పందన అనాథాశ్రమంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు




**జమ్మికుంట,జనవరి 01(మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణం కొత్తపెల్లి లోని అనాథ ఆశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. 2025 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో,ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్,అలాగే అగ్రికల్చర్ ఫర్టిలైజర్ సభ్యులతో తన మిత్రులతో కలిసి బుదవారం స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పండ్లు పంపిణీ చేశారు. పిల్లలను ఉద్దేశించి పిల్లలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ శ్రద్ధగా చదువుకోని ఉన్నత స్థితిలో ఉండాలి సూచించారు. నూతన సంవత్సర వేడుకలు పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రావు,జక్కే బాలరాజు, వంతడుపుల ప్రశాంత్,ఆకారపు చిరంజీవి, మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, శ్రీకాంత్, అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, రాకేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 1 ( మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమల శంకర్ అధ్యక్షతన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ నాయకుడు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బాబు క్యాంపేరియాలోని జనం న్యూస్ కార్యాలయం నందు 2025 నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ నూతన సంవత్సరం విలేకరులకు వారి కుటుంబాలకు మంచి జరగాలని కోరుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొప్పుల రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గుణ జిల్లా టి రామ నరసింహ రావు సీనియర్ పాత్రికేయులు జంపన్న పట్టణ అధ్యక్షులు సతీష్ పాల్వంచ మండల అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు బండి రాజు గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.

## ఇంటలిజెన్స్ గంగాధర్ కు ఉత్తమ సేవా పతకం...



**జగిత్యాల, జనవరి 1 (మన వార్త ప్రతినిధి సాకేత)** పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు వివిధ శాఖలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు (లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్, ఎస్బి, ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి) అధికారులు, సిబ్బందిని హోం శాఖ ఎంపిక చేసింది.కాగా ఇంటలిజెన్స్ కరీంనగర్ జోన్ లోని జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం తోపాటు జిల్లా కేంద్రం బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ వావిలాల గంగాధర్(హెచ్. సి 1652)ను ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకం తోపాటు రూ. 30,000/- నగదు రివర్డ్ కు ఎంపికయ్యారు.విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ వి.గంగాధర్ ఇంటెలిజెన్స్ పోలీస్ వృత్తి రీత్యా ఎక్కువగా ప్రజాసంబంధాల్లో ఉండడం వృత్తిలో నిబద్ధత,ఉత్తమ ప్రతిభ కనబర్చడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఈ పతకానికి ఎంపిక చేసినట్లు తెలిసింది. హెడ్ కానిస్టేబుల్ వి. గంగాధర్ గతంలో అనేక సేవా పతకాలు అందుకోగా విధినిర్వహణలో నైపుణ్యం అంకిత భావంతో చేసిన పనికి ఉన్నతాధికారుల మన్ననలను కూడా పొందారు.అయితే గంగాధర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల ఇంటెలిజెన్స్ కరీంనగర్ జోనల్ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, ఎస్సై వెంకటయ్య లు అభినందించగా ఫీల్డ్ ఆఫీసర్లు ఎం. శ్రీనివాస్ ,రషీద్, నయీమ్,రాము,సాగర్, రైటర్ రియాజ్ లు శుభాకాంక్షలు తెలియజేసారు.

## జాతీయ బీసీ యువజన సంఘం మండల కమిటీ నియామకం..



**ఇల్లంతకుంట జనవరి: 01 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఇల్లంత కుంట మండల కమిటీని నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.ఇల్లంతకుంట మండల గౌరవ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన తిప్పారపు శ్రవణ్,అధ్యక్షులుగా కందికట్కూర్ గ్రామానికి చెందిన భూమల్ల ప్రశాంత్,ఉపాధ్యక్షులుగా రహీం ఖాన్ పేటకు చెందిన బత్తిని స్వామి,ప్రధాన కార్యదర్శిగా తిప్పారపు వంశీ,కార్యదర్శిగా చక్రాల కార్తీక్,సహాయ కార్యదర్శిగా ఇంద్ర సాయి గణేష్,కోశాధికారిగా కొమ్ముల శ్రీనివాస్ నియమించబడ్డారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్,చందుర్తి,రుద్రంగి మండలాల నాగ మురళి,తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షణీయం




**జనవరి 1 మన వార్త ప్రతినిధి** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్టి.ఏ. ఎస్. కె.-సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.అమనగల్ పట్టణ కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు సోదరుడు నరసింహకల్వకుర్తి హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ చాయ్ టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.యువత దేశానికి వెన్నెముక వారు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షించాల్సిన విషయమని యువత స్వయం ఉపాధి రంగంపై దృష్టి సారించి ఎవరికి నచ్చిన రంగాల్లో వాళ్ళు ముందుకు వెళ్తూ ఆర్థికంగా రానిస్తూ,అనుకున్న విజయాలు అందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలోటాస్క్- సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు.ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నరసింహ,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్,పట్టణ అధ్యక్షులు మాణయ్య,సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,కాలేమల్లయ్య,ఖాదర్,అవ్వారి శివలింగం,ఖాదర్,చంద్ర శేఖర్,మాజీ సర్పంచ్లు అమర్ సింగ్.ఈశ్వర్ నాయక్,యువజన కాంగ్రెస్.నాయకులురఘు,దినేశ్,కొండల్, రెడ్డి,మహేష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భీమా కోరేగావ్ అమరుల ఆశయ సాధనకు కృషి




**లక్షెట్టిపేట,జనవరి 01,( మన వార్త రిపోర్టర్ మధు చారి)** ఆత్మ గౌరవం కోసం భీమా కోరేగావ్ లో జరిగిన పోరాటంలో అమరులైన వీరుల ఆశయ సాధనకు కృషి చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి సందీప్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆరో వార్డులో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ అమరవీరుల స్థూప చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సమన్యాయం అనేది అందరికీ దక్కాలన్నారు. వివక్షత లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. మంచాల కుమార్, ప్రశాంత్, కోడి ప్రసాద్, మగ్గిడి రమేష్, మంచాల కార్తీక్, లింగంపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్య మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును హైదరాబాదులో వారి నివాసంలో కలిసి తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.

## చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న దశరథ్ నాయక్




**జనవరి 01 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ చర్చిలో క్రైస్తవ సోదరసోదరీమణులతో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి వెల్కం చెప్పారు. అనంతరం యోహోవా నిస్సి మినిస్ట్రీస్ క్యాలెండర్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు అదేవిధంగా కడ్తాల్ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సఫియా పాస్టర్ క్రైస్తవ సోదరి సోదరీమణులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన రవీందర్ రెడ్డి



**గజ్వేల్ జనవరి 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.

## లక్ష్మవ్వ దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**మంచిర్యాల్ జనవరి 01 ( మనవార్త ప్రతినిధి ఎల్.మహేష్)** మందమర్రి కి చెందిన ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ తల్లి లక్ష్మవ్వ దశదినకర్మ బుధవారం జగిత్యాల జిల్లా నంది మేడారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టిసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య జిల్లా మాజీ పిసిసి సభ్యుడు రమేష్ నాయకులు పానుగంటి వెంకట స్వామి రచయిత హెచ్ రవీందర్లు హాజరయ్యారు. ముందుగా లక్ష్మమ్మ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన ఏజీపీ బొడ్డు ప్రశాంత్...



**వేములవాడ జనవరి 01 (మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ సీనియర్ సివిల్ కోర్ట్ లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నియామకమైన బొడ్డు ప్రశాంత్ కుటుంబసభ్యులతో కలిసి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాన్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బొడ్డు ప్రశాంత్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బొడ్డు ప్రశాంత్ కుమార్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## బందోబస్తు ప్రశాంతం..

**-జనం సంతోషాలు,సంబరాలు...**
**-పోలీసులు జాగారాలు...**



**జమ్మికుంట, జనవరి 01( మన వార్త ప్రతినిధి):** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన పోలిస్ బందోబస్తు జమ్మికుంటలో ప్రశాంతంగా జరిగింది.జిల్లా కమిషనర్ మహంతి ఆదేశాల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గ ఏసిపి శ్రీనివాస్ జీ సూచనలతో పట్టణ సీఐ వరంగంటి రవి ఆద్వర్యంలో పోలిస్ సిబ్బంది పట్టణంలోని గల్లి గల్లి పెట్రోలింగ్ చేశారు.పట్టణంలోని గాంధీ చౌరస్తా,మోత్కులగూడెం చౌరస్తా,కొత్తపల్లి చౌరస్తా లో సిఐ తోపాటు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు చేశారు. ఏ సిపి తఖికలను పర్యవేక్షించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికినవారికి జరిమానాలు విధించారు. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నేరాలు జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు. నేరాలను నిరోధించడం దర్యాప్తు చేయడం వారి స్థాయి అధికార పరిధిలో చట్టాలు నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసులు బాధ్యత వహిస్తారు. నూతన సంవత్సర వేడుకలలో జనం సంతోషాలు, సంబరాలు జరుపుకుంటుంటే ఎలాంటి గొడవలు,అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.తల్లిదండ్రులకు, భార్య పిల్లలకు దూరంగా,సంతోషాలకు,సంబరాలకు దూరంగా వుంటూ ప్రజా రక్షణే ద్యేయంగా వృత్తిరీత్యా చలిలో తెల్లవార్లు పోలీసులు జాగరాలు చేశారు. ప్రజా రక్షణ కోసం రక్షక భటులుగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు.

## పశుగ్రాసం దగ్ధం...



**జమ్మికుంట, జనవరి 01( మన వార్త ప్రతినిధి):**
విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో పశుగ్రాసం దగ్ధమైన సంఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. బాధితుని వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం 11 వ వార్డుకు చెందిన బిట్ల చంద్రమోహన్ కు చెందిన గడ్డి కట్టలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

## నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ



**-దాతలసహకారంతో 1348 రోజులుగా అన్నార్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం..**
**-మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**
**వేములవాడ జనవరి 01 (మన వార్త ప్రతినిధి జయరపు శ్రీధర్ )**
ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1348 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ముందుగా ట్రస్టుకు వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు, ట్రస్టుసభ్యులకు, అన్నదాన సేవకార్యక్రమాలలో సేవలు అందిస్తున్న సభ్యులకు, మీడియా మిత్రులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ, బుధవారం రోజున లక్ష్మీ గణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన, స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా ఏలేశ్వరపు సాయినాథ్ సుప్రజ దంపతులు, జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని.

## ఆపన్న హస్తం అందించిన ఆది కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కై ఆరు లక్షల ఎల్ వో సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



**వేములవాడ జనవరి 01 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణం బాగవంతరావు నగర్ చెందిన పందుగ సంతోష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.. సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మంజూరు చేపించి ప్రభుత్వ విప్ స్వయానా వారి ఇంటికి వెళ్లి బాధితులకు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వా లక్ష్యంప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**-రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**
**వేములవాడ జనవరి 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం గావించగా, ఈ.ఓ వినోద్ రెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ పార్వతీ– పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో రైతులు విరాజిల్లాలని రాజన్నను దర్శించుకుని వేడుకోవడం జరిగిందని అన్నారు.కోడెను కడితే కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రూ.127కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని, పనుల్లో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకుండా త్వరగా పూర్తయి భక్తులకు మెరుగైన వసతులు కలిగేలా చూడాలని స్వామివారితో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ నాయకులు...




**హుజురాబాద్, జనవరి1 (మనవార్త )**
రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో బుధవారం హుజరాబాద్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలిపాక శంకరును హనుమాన్ దేవాలయం చైర్మన్ గా నియమించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, మేకల తిరుపతి, మైనార్టీ నాయకులు ఎండి ఇమ్రాన్, నలుబాల వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ ట్రైలర్ డేట్, టైమ్ ఫిక్స్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ గేమ్ ఛేంజర్. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ఈ మూవీని తెరకెక్కించారు.ఈ మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గేమ్ ఛేంజర్ రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజైన టీజర్, పాటలకు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.తాజాగా ఈ మూవీ ట్రైలర్ డేట్, ముహూర్తం ఫిక్స్ చేశారు మేకర్స్. ట్రైలర్ జనవరి 1న విడుదల చేస్తామని ఇటీవల విజయవాడలో దిల్ రాజు ప్రకటించారు. కానీ ఒక రోజు ఆలస్యంగా రెండో తేదీకి మారింది. హైదరాబాద్‌లోనే గేమ్ ఛేంజర్ ?ట్రైలర్‌ను రిలీజ్ చేస్తున్నారు. అయితే మెగా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో దర్శకధీరుడు రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆయన చేతుల మీదుగానే గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. గురువారం సాయంత్రం 05:04 గంటలకు గేమ్ ఛేంజర్ ట్రైలర్ విడుదల కానుంది.256 అడుగుల రామ్ చరణ్ కటౌట్.ఇటీవల ఏపీలో రామ్ చరణ్ భారీ కటౌట్‌ను ఫ్యాన్స్ ఏర్పాటు చేశారు. విజయవాడలో దాదాపు 256 అడుగులతో ఏర్పాటు చేసిన కటౌట్‌ను నిర్మాత దిల్ రాజు ఆవిష్కరించారు. ఈ భారీ కటౌట్‌కు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ సందర్భంగా దిల్ రాజుకు అవార్డ్‌ను అందజేశారు. కాగా.. రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో బృందావన కాలనీలోని వజ్రా మైదానంలో ఈ కటౌట్‌ను సిద్ధం చేశారు. ఈ భారీ కటౌట్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ చోటు దక్కింది.కాగా.. ఈ చిత్రంలో చెర్రీ సరసన బాలీవుడ్ భామ కియారా ??అద్వానీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో కోలీవుడ్ సూపర్ స్టార్ ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్ఎస్ తమన్ సంగీతమందిస్తున్నారు.